తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
04 ఏప్రిల్ 2026
పేజీలు : 12



# గాడి తప్పిన విద్యా వ్యవస్థ

- ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు... తప్పు చేసిన వారిపై చర్యలు లేవు
- గుత్తేదారులుగా... మారిన అధికారులు
- కొల్చారం మండల వనరుల కేంద్రం మరమ్మత్తు పనుల్లో మాయాజాలం
- సివిల్ వర్క్ ల కోసం ఉపాధ్యాయుడి డిప్యూటేషన్

మెదక్ జిల్లా బ్యూరో/ కొల్చారం/ కౌడిపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి): యధా రాజా... తథా ప్రజా... ఉన్నతాధికారులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేస్తే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి. కానీ మెదక్ జిల్లాలో తప్పు చేసిన వారిని వెనుకేసుకొస్తున్న ఉన్నతాధికారి తీరుతో జిల్లాలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుంది... జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి ఒకచోట ఉపాధ్యాయులు పాఠశాలలకు ఎగనామం పెట్టి కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తి సివిల్ వర్క్స్ చేయిస్తుండగా, మరోచోట ఉపాధ్యాయులే విద్యార్థులను మాస్ కాపీయింగ్ కు ప్రోత్సహిస్తున్నారు. మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారుల పనితీరుపై జనం సాక్షి ప్రత్యేక కథనం...

జిల్లాలోని కొల్చారం మండల వనరుల కేంద్రం మరమ్మతు పనులను అధికారులే బినామీ పేర్లతో గుత్తేదారులుగా మారారు... ఇంకేముంది కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు కూలీలుగా... వీరికి సూపర్వైజర్ గా ఆరు నెలల్లో పదవీ విరమణ పొందే ఒక ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు వ్యవహరిస్తున్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలోని మండల వనరుల కేంద్రం మరమ్మతుల కోసం మండల పరిషత్ కార్యాలయం నుండి 15 వ ఫైనాన్స్ రూ.2 లక్షలు నిధులు కేటాయించారు. ఈ నిధులను మండల ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా విద్యాధికారి బినామీగా ఉన్న ఒక వ్యక్తి పేర హ్యాబిటేషన్ ఇచ్చారు. సదరు గుత్తేదారు ఎక్కడ కూడా పనులు జరుగుతున్న చోట కనిపించిన దాఖలాలు లేవు. మండల వనరుల కేంద్రంలో పని చేస్తున్న సిఆర్పిలే కూలీలుగా మారారు. రంగంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ను ఎలాంటి ఉత్తర్వులు లేకుండా మిగతా 7లో..



# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ముందుకు

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 03 (జనం సాక్షి) దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా లోపలి పేజీల్లో..

# విజన్ 2047తో మహబూబ్‌నగర్ అభివృద్ధి

- ఎడ్యుకేషన్, తాగునీరు, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌పై సమగ్ర ప్రణాళికలు
- ప్రభుత్వ విప్ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 03(జనం సాక్షి): మహబూబ్‌నగర్ పట్టణాన్ని భవిష్యత్తులో ఒక సమగ్ర, ప్రణాళికాబద్ధమైన నగరంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2 సంవత్సరాల 3 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ, గతంలో ఎన్నడూ ఎవ్వరూ ఊహించని విధంగా మహబూబ్‌నగర్ ను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్లు, ట్రిపుల్ ఐటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ఎన్నో ఉత్తమ విద్యాసంస్థలు పట్టణానికి తెస్తున్నాం అని, కొత్తగా వచ్చే విద్యా సంస్థల ద్వారా ఇతర జిల్లాల నుంచి విద్యార్థుల రాక పెరిగి, రెంటల్ హౌసింగ్, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు. తాగునీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు మరియు అర్బన్ ప్లానింగ్ రంగాలలో సమగ్ర ప్రణాళికలు చేపడుతున్నారు.

మహబూబ్‌నగర్ పట్టణాన్ని మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి అసెంబ్లీ లో బిల్లు పెట్టి పాస్ చేయించామని, మిగతా 3లో..

# నూతన డివిజన్ల ఏర్పాటు తథ్యం..

- విలీన గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- సుల్తాన్పూర్ లో రూ.కోటితో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం..
- వడకపల్లిలో రూ.9.80 కోట్లతో రాక్ పార్క్..
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



అమీన్పూర్, ఏప్రిల్ 3(జనం సాక్షి) అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి, కిష్టారెడ్డిపేట, ఐలాపూర్, సుల్తాన్పూర్, దయార, పటేల్ గూడ, ఐలాపూర్ తండా, జానకంపేట గ్రామాల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ ఈఈ సురేష్, మిగతా 2లో..

# గ్యాస్ సిలిండర్ తీసుకువస్తానని... అదృశ్యమైన యువకుడు

18 రోజులుగా లభించని ఆచూకీతో కుటుంబీకుల ఆందోళన

స్థానిక హద్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు



న్యాల్ కల్, ఏప్రిల్ 03, (జనం సాక్షి) : గ్యాస్ సిలిండర్ ను తీసుకువస్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరిన ఓ యువకుడు 18 రోజులుగా అదృశ్యమైన సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. బాధ్యత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రాఘవపూర్ గ్రామానికి చెందిన చిప్పే అడివప్పకు ఐదుగురు సంతానం. అందున నలుగురు మహిళలు, ఒక మగసంతానం. జీవన ఉపాధి కోసం గత కొంతకాలంగా అడివప్ప కుటుంబ మిగతా 2లో..



## పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి : సిపిఐ

జడ్చర్ల, ఏప్రిల్ 3 (జనంసాక్షి): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఇంటింటా సిపిఐ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని 8వ వార్డులో సిపిఐ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బృంగి బాలకిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషిస్తుందని, క్షేత్రస్థాయిలో పర్యటించి పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజా పక్షాన నిలిచి పోరాడే సిపిఐ పార్టీని ప్రజలు ఆదరించాలని, పార్టీ కార్యకలాపాలకు విరివిగా విరాళాలు అందించి ఆర్థికంగా చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భాగీ కృష్ణయ్య, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కలీం, మహేష్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## భారీ ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే గాని స్పందించరా ?

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి



అయిజ జనం సాక్షి : మునిసిపల్ పరిధిలో ఉన్న రాయచూరు -కర్నూలు బిర్జ్ పరిశీలించి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ బిర్జ్ కూలడానికి సిద్ధం గా ఉన్న పాలకులు అధికారులు పట్టించుకోకుండా ప్రజల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్నారు. గతంలో బీజేపీ కార్యకర్తలు పలు మార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారని ఈ మధ్యనే కేసులు కూడా అయ్యావనితెలిపారు.,ఈ బిర్జ్ పై నిత్యం వేలది భారీ వాహనాలు వెళుతుంటాయి. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రలకు అనుసంధానం ఇన ఈ బిర్జ్అని కాబట్టి రోజు భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతుంటాయి అని గత 4 వర్షం కాలాలు పలు సందర్భాలలో బిర్జ్ పై నీళ్లు రావడం వలన రాకపోకలు బందు కావడం జరిగింది. ఎప్పుడు ఏదయినా భారీ వాహనం గనుక కూలి ప్రాణాలు పోతే బాధ్యత ఎవరిది అని, కనీసం ఈ వేసవిలో నైనా పూర్తి చేయాలని లేని పక్షం ప్రజా పోరాటం తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు కంపాటి భగత్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, రాజశేఖర్, ఖుషి, భీమన్న, శ్రీకాంత్, రవిసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు పట్టణంలో పద్మశాలి సంఘం నూతన కమిటీ

మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 03(జనం సాక్షి) : పాలమూరు పట్టణంలో పట్టణ పద్మశాలి సంఘం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ చీఫ్ విప్, శాసనసభ్యులు యన్నం శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు వినిపించారు పద్మశాలీల ఆర్థిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరిన పద్మశాలి సంఘం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు ఈ సమావేశంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పుంజాల శ్రీనివాస్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, పద్మశాలి సమాజం ఆర్థిక



అభివృద్ధి చెందడంలో ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని, పద్మశాలి సంఘానికి అన్ని విధాలైన సహాయ సహకారాలు అందించాలని విన్నవించుకున్నారు.

ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి పద్మశాలి సంఘం నూతన కమిటీ సభ్యుల విన్నపాలను సానుకూలంగా స్వీకరించి, వారి సమస్యలు పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చిన్న మాణిక్, పందరి వెంకటేష్, బొమ్మ రాఘవేందర్, ఏరువా విజయ్ కుమార్, సామా నాగార్జున, ప్రధాన కార్యదర్శి నీలి వెంకట కిషోర్, సంయుక్త కార్యదర్శి ఏరువా తిరుపతయ్య, సంయుక్త కోశాధికారి తిరందాసు శ్రీనివాసు, సలహాదారుడు కర్నే వెంకటేష్, మాకం రవి, నేత బజార్ భీమన్న, చిక్కా వెంకటరమణ పాల్గొన్నారు. పద్మశాలి సంఘం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన డివిజన్ల ఏర్పాటు తథ్యం..

మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డితో కలిసి విలీన గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా పెండింగ్ పనులు, నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎనిమిది గ్రామాల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.
కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోనీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు నత్త నడక కొనసాగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వడక పల్లి గ్రామంలో గల పురాతన కోటను అభివృద్ధిపరిచేందుకు హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. రూ.9.80 కోట్లతో కోట చుట్టూ రాక్ పార్కు అభివృద్ధి చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి త్వరలో పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు.
సుల్తాన్పూర్ గ్రామంలో మోల్డ్ టెక్ పరిశ్రమ సహకారంతో రూ. కోటితో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సుల్తాన్పూర్ లో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్, మల్లన్న దేవాలయాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో జనాభాకు అనుగుణంగా మరో ఐదు డివిజన్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి వినతి చేశామన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టించబోతున్నట్లు తెలిపారు. అనంతరం దయరా గ్రామంలో యూత్ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాజు, కృష్ణ, పాండు, శ్రీకాంత్, మల్లేష్, భాస్కర్ గౌడ్, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు



కోహెడ 03 ఏప్రిల్ (జనంసాక్షి):- హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 346వ, వర్ధంతి వేడుకలు సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ప్రజలకు ఇచ్చిన సందేశం అన్నిటికంటే ముందు దేశం తరువాత గురువు,తర్వాత తల్లిదండ్రులు,తరువాత పరమేశ్వరుడు, కనక ముందు తన గురించి కాదు దేశం గురించి ఆలోచించాలని చెప్పిన గొప్ప యోధుడు శివాజీ మహారాజ్ అని అన్నారు. అలాగే భారతదేశంలో సతి సహగమనం పేరుతో మహిళలపై జరుగుతున్న అరాచకాన్ని అడ్డుకొని మహిళల చేత అన్నయ్య అని పిలవబడ్డ గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని, శివాజీ మహారాజ్ లాంటి ఎంతో మంది త్యాగఫలమే మనం అనుభవిస్తున్న నేటి ఫలాలు అని రాజు పేర్కొన్నారు.
ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు నరాల శ్రీకాంత్ నేత, అశోక్ ,ఆరెపల్లి ఉప సర్పంచ్ గొండ నర్సింహారావు,సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్,బండ సుమన్ యాదవ్, కోయల్ కారి సతీష్, మయూరేష్, నరాల రాహుల్ నేత ,కాయిత రామదాస్, భూమయ్య,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదల పాలిట గొప్ప వరం

-సర్పంచ్ కరివేద చంద్రా రెడ్డి



కోహెడ ఏప్రిల్ 03:(జనంసాక్షి):- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పేదల పాలిట గొప్ప వరం లాంటిది అని మండలంలోని ధర్మసాగర్ పల్లి గ్రామ సర్పంచ్ కరివేద చంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలోని ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా సర్పంచ్ అన్నారు. ధర్మసాగర్ పల్లిలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి పంపిణి చేశారు. లబ్ధిదారులు 1 పొన్నాల దుర్గవ్వ 60,000వేల రూపాయలు,2గూళ్ల రాజు 30,000 వేల రూపాయలు, అలాగే 3 గుర్రాల రమ కు 18,000 వేల రూపాయల చెక్కులను పంపిణి చేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పాలిట కల్ప తరువు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నమ్మిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానికులు దొమ్మాట తిరుపతి రెడ్డి, కరివేద తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాస్కాల రవీందర్, నెల్లి ధర్మేందర్, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సలేశ్వరం జాతరను మరో రెండు రోజులు పొడగించాలి

- మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య



కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 3,జనంసాక్షి:- అమరనాథ్ యాత్రగా పిలువబడే అత్యంత మహిమాన్విత క్షేత్రమైన మరో అమరనాథ్ యాత్రగా పిలవబడే సలేశ్వరం జాతరను మరో రెండు రోజులు పొడగించాలని జిల్లెల్ల మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని శుక్రవారం పత్రిక మఖంగా కోరారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు,తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారి దర్శణార్థం వస్తుంటారని అన్నారు.. భక్తుల రద్దీ ఎక్కువ కావడం, రోజులు తక్కువ ఉండడంతో స్వామివారిని దర్శించుకోలేక, వెనుదిరుగుతున్నారన్నారు. అలాగే ఫారెస్టు అధికారులు ఒక్కో వాహనం నుండి 500 రూపాయలు టోల్ ఫీజు వసూళ్లు చేశారని, భక్తుల దగ్గర ఒక్కొక్కరికి 30 రూపాయలు వసూలు చేశారని, కానీ సౌకార్యాలు మాత్రం గతంలో మాదిరిగానే ఉన్నాయని. అభివృద్ధి లేదన్నారు. ఆలయాల దగ్గర భక్తుల మనోభావాలకు ఇబ్బం దులు కలిగిస్తే చూస్తు ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని సలేశ్వరం జతరను మరో రెండు రోజులు పొడిగించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన పత్రిక ముఖంగా కోరారు.

# మహబూబ్‌నగర్‌లో ది మాస్టర్‌మైండ్ స్కూల్

మహబూబ్‌నగర్, రూరల్ ఏప్రిల్ 03(జనం సాక్షి ): మహబూబ్‌నగర్ పట్టణంలో మాజీ కౌన్సిలర్ పిల్లి శంకరయ్య ఇంటికి కూతవేటు దూరంలోని మహాలక్ష్మి టవర్స్, మర్లు క్రిస్టియన్ పల్లి రోడ్డు వద్ద ది మాస్టర్‌మైండ్ స్కూల్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. పాఠశాల చైర్‌పర్సన్ రాజు సంఘాని పట్టణ ప్రముఖులు, వివిధ బ్రాంచ్ డైరెక్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, మిత్రులు శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల చైర్‌పర్సన్ రాజు సంఘాని మాట్లాడుతూ, “ఉన్నత విలువలతో కూడిన నాణ్యమైన విద్యను



అందించడమే మా ప్రధాన లక్ష్యం. అనాదికాలంలోనే హైదరాబాద్‌కు చెందిన ది మాస్టర్‌మైండ్ స్కూల్ 150కి పైగా బ్రాంచ్‌లను స్థాపించింది. కార్పొరేట్ స్థాయి విద్యను సామాన్యుల అందుబాటు ఫీజు లోనే అందిస్తున్నాము. మహబూబ్‌నగర్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని అన్నారు.అలాగే, మహబూబ్‌నగర్ పట్టణ ప్రజల సహకారంతో భవిష్యత్తులో విద్యా రంగంలో మరిన్ని సేవలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గులాం అహ్మద్ ఖాద్రి, స్థానిక వార్డు కార్పొరేటర్ ఆనంద్ గౌడ్, కార్పొరేటర్ సల్మాన్ తఖీదున్, సీనియర్ లీడర్, న్యాయవాది సీనియర్ కాంగ్రెస్ లీడర్ ఎన్.పి. వెంకటేష్, పాఠశాల జోనల్ ఆఫీసర్ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ గొప్ప ప్రారంభోత్సవం నిజాంపేట్ కేంద్ర మండల్

నిజాంపేట్ ఏప్రిల్ 3 (జనం సాక్షి)
నిజాంపేట్ కేంద్రం మండలంలో మార్కెట్ గొప్ప ప్రారంభోత్సవం ఆదివారం రోజు బదులుగా శనివారం కొనసాగుతుందని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్ణయించారు. ఈ మార్కెట్‌లో అదనంగా మేకలు కోళ్లు ఉంటాయని వారు అన్నారు. ఎంపీడీవో సంగ్రామ్ మాట్లాడుతూ ఇందులో మూలంగా సమస్త కూరగాయల వ్యాపారుల కిరాణా వ్యర్థకులు ఇతర అన్ని రకాల వ్యాపారస్తులకు మార్కెట్ మేకలు కోళ్లు అన్ని రకాలు ఉంటాయని ప్రతి ఒక్కరూ వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా అయిజ బేతేలు చర్చిలో ప్రత్యేక ఆరాధనలు

అయిజ జనం సాక్షి : అయిజ మండల కేంద్రంలో ఎంబి బేతేలు చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు.పాస్టర్ సిమోన్ మాట్లాడుతూ యేసుక్రీస్తు శిలువ మరణం యొక్క మహత్యాన్ని వివరించారు. మానవాళి పాపాల విమోచన కోసం యేసు చేసిన త్యాగం ఎంతో గొప్పదని తెలిపారు.ఉదయం నుంచే విశ్వాసులు చర్చికి తరలివచ్చి ప్రార్థనలు చేశారు. ఉదయం10 గంటల నుండి 3 గంటల వరకు ప్రత్యేకంగా “ ప్రార్థన” నిర్వహించి, యేసు శిలువపై పలికిన ఏడు మాటలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా విశ్వాసులు ఉపవాస దీక్షలు పాటిస్తూ, నిశ్శబ్ద వాతావరణంలో ప్రార్థనలు చేశారు.

## డబుల్ బెడ్రూం వాసులకు అండగా ఉంటా

**- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 3,జనంసాక్షి:-కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో పర్యటించి అక్కడ నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై టాస్క్-సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిస్పందించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి ఆయన స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించి,క్షేత్రస్థాయి పరిస్థితులను నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తించారు. ఫ్లాట్ల వెనుక ఉన్న ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరడంతో,పొదల నుండి పాములు ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు, దీంతో ప్రాణ భయంతో జీవించాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు వారు వాపోయారు. అలాగే భవన నిర్మాణానికి సంబంధించిన మట్టి,దుమ్ము కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు తెలియజేశారు. ఈ అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపిస్తామని సుంకిరెడ్డి హామీ ఇచ్చారు,మరోవైపు త్రాగునీరు సక్రమంగా అందకపోవడంతో ఒక్కో వాటర్ క్యాన్‌కు రూ.30 చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తోందని కాలనీవాసులు తెలిపారు,దీనిపై స్పందించిన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి త్వరలోనే కాలనీలో రక్షిత మంచినీటి ఏర్పాటుకు తనవంతుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాలనీలో ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకునిఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి, వైద్యులతో పరీక్షలు చేయిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం జరిగే వరకు నిరంతరం కృషి చేస్తామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# విజన్ 2047తో మహబూబ్‌నగర్ అభివృద్ధి




దీని ద్వారా పట్టణంలో పెద్ద స్థాయి అభివృద్ధి జరగడమే కాకుండా ప్రాజెక్టులకు అవసరమైన నిధులు సైతం సులభంగా లభించే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చెందిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు పొందే మార్గం సుగమం అయిందని అన్నారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జనాభా 3 లక్షల 30 వేలు ఉందని, 2047 వరకు సుమారు 5 లక్షల జనాభా పెరిగే అవకాశం ఉందని , దానిని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ పట్టణానికి రోజుకు సుమారు 40 యంయల్ డి నీటి అవసరం ఉండగా, 20--30యంయల్ డి మాత్రమే అందుబాటులో ఉందని, లీకేజీలు, పంపింగ్ సమస్యలు కూడా నీటి సరఫరాను ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ?220 కోట్ల వ్యయంతో వాటర్ ఆగ్మెంటేషన్ స్కీమ్ చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా, పట్టణంలో 14 రిజర్వాయర్ల నిర్మాణం 18.6 మిలియన్ లీటర్ల అదనపు నీటి నిల్వ సామర్థ్యం , 40 కిలోమీటర్ల ఫీడర్ పైప్లైన్లు , 209 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ భవిష్యత్తులో 60యంయల్ డి నీటి సరఫరా అందేవిధంగా ఈ ప్రణాళిక రూపొందించబడుతుందని ఆయన చెప్పారు. పట్టణ ప్రాంత ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే ప్రధాన లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలోని పలు కాలనీల్లో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయని, దానికి కారణం అనియంత్రిత లేఅవుట్లు, ఆక్రమణలే కాకుండా చిన్న రహదారులు సమస్యలను మరింత క్లిష్టతరం చేస్తున్నాయని, ఈ సమస్యలకు పరిష్కారం కోసం ?600 కోట్ల వ్యయంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్ట్‌కు ముఖ్యమంత్రి చేత గతంలో శంకుస్థాపన చేపట్టినట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పట్టణానికి దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని చెప్పారు. మహబూబ్‌నగర్ మరింతగా అభివృద్ధి చెందుతుందని, అందులో భాగంగా పట్టణం చుట్టూ రింగ్ రోడ్ల నిర్మాణాలు, నేషనల్ హైవే కనెక్టివిటీ విస్తరణ, బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వేతో అనుసంధానం, ఎకనామిక్ కారిడార్‌లో భాగస్వామ్యం, ఇవి నగరాన్ని లాజిస్టిక్స్, ఇండస్ట్రియల్ మరియు ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దనున్నాయని ఆయన చెప్పారు. కొన్ని అభివృద్ధి ప్రాజెక్టులకు భూసేకరణ అవసరం ఉన్నందున ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన పరిహారం అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు ఎస్.శేఖర, పెద్ద గొల్ల నర్సింహులు, రమేష్ రెడ్డి,కిషన్ నాయక్, విట్టల్ రెడ్డి , యాదగిరి, నాయకులు శాంతన్న యాదవ్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఇంచార్జి రాజీరెడ్డి

శివ్వంపేట ఏప్రిల్ 3 జనంసాక్షి : అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో వీరేష్, కృపారాణి దంపతులు నిర్మించుకున్న కొత్త ఇందిరమ్మా ఇంటిని రాజిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో అవసరమైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని, సకాలంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న వీరేష్, కృపారాణి దంపతులను ఆయన అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



**మహిళా శక్తి భవనానికి భూమిపూజ :** ప్రభుత్వ నిధులతో నిర్మించునున్న పిల్లుట్ల మహిళా శక్తి భవనానికి టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి శుక్రవారం భూమి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బుర్ర మురళీ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, ఉపసర్పంచ్ గొల్ల స్వామీ, వీవోఏ విజయలక్ష్మి, మహిళా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.


## గ్యాస్ సిలిండర్ తీసుకువస్తానని... అదృశ్యమైన యువకుడు

సమేతంగా హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. అడివిప్ప కుమారుడు శివకుమార్ (30) నగరంలోని మలక్ పేట లో క్యాటరింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్యాస్ కొరత కారణంగా శివకుమార్ మార్చ్ 14 న గ్యాస్ సిలిండర్ ను తీసుకువస్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. మరుసటి రోజు శివకుమార్ సోదరి ఇంటికి వెళ్లి ఒకరోజు ఉన్నాడు. మార్చి 16 నుండి సోదరి ఇంటి నుండి బయలుదేరిన శివకుమార్ మలక్ పేట లోని తల్లిదండ్రుల స్వగృహానికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సెల్ ఫోన్ కు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించకపోవడంతో తండ్రి అడివప్ప ఆందోళనకు గురై స్థానిక నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకానొక సందర్భంలో అదృశ్యమైన శివకుమార్ చరవాణి నెంబర్ 7989147187 కు ఫోన్ చేయగా ఓ గుర్తుతెలియని మహిళ ఫోన్ ఎత్తి దుర్భాషలాడి స్విచ్ ఆఫ్ చేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాదాపు 18 రోజులుగా శివకుమార్ ఆచూకీ కోసం పలుచోట్ల ముమ్మర గాలింపు చేపట్టిన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అదృశ్యమైన యువకుడు శివకుమార్ ఆచూకిని గుర్తిస్తే చరవాణి నెంబర్ 7396202363కు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక హద్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## బలహీనవర్గాల ఆశాజ్యోతి దొడ్డి కొమురయ్య

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్**

మునిపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి)
బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి దొడ్డి కొమరయ్య అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ కొనియాడారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య బడుగు బలహీన వర్గాల కోసం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన దొడ్డి కొమరయ్య అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీహరి, మునిపల్లి మండల తాజా మాజీ జెడ్పీటిసి పైతర మీనాక్షి, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు సత్యనారాయణ,సదాశివపేట కురుమ సంఘం అధ్యక్షులు రామచందర్, బక్కన్న ఆత్మకూర్ రాందాస్ బుర్ర సురేష్ పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ముందుకు

పోతిరెడ్డిపల్లిలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మంత్రి, కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమరయ్య చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆయన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు చింతా ప్రభాకర్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనిత, సుమలత శ్రీకాంత్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం మల్లయ్య, జనరల్ సెక్రటరీ తాటిపల్లి పాండు, బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**కురుమ సంఘం ఆధ్వర్యంలో**
**దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు**



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 03 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య సేవలు మారువలేనివని కురుమ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 99వ జయంతిని పురస్కరించుకుని అంగడి బజారులో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె నాని బాబు, మీస సత్యనారాయణ,అందె బీరయ్య, అందె అశోక్, రాంపూర్ సర్పంచ్ శెట్టె కొమురయ్య, కామల్ల అనిల్ కుమార్, మీస పార్వతి, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, మీస పార్వతి, గౌండ్ల శ్రీనివాస్, సూర్ణ శ్రీకాంత్, నంగి కనకయ్య,శెట్టె కర్ణాకర్, నంగి చంద్రం, నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ కన్వీనర్ కాటం సంజీవయ్య, పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, భూమిగారి మనోహర్, బుట్టి భిక్షపతి, పోలోజు వెంకటాద్రి, పచ్చిమడ్ల వెంకటయ్య, మిట్టపల్లి నర్సిరెడ్డి,గోమారపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.


**దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం**
**– బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా**



గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 3 (జనం సాక్షి);
దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మాట్లాడారు.

**ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమురయ్య**
**– బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్**

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 3 జనంసాక్షి
నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమురయ్య అని బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ కొనియాడారు. ఐడిఓసి ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.



**అయిజ పట్టణంలో**



అయిజ జనం సాక్షి: అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఈరోజు సాయంత్రం భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతిని ప్రజా సంఘాల ఐక్యవేదిక, అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో దండోరా ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా జరిగింది.

**కొమరయ్య ఆశయాలను కొనసాగిస్తాం : సిపిఎం**

కొమురవెల్లి (జనం సాక్షి) ఏప్రిల్ 3: తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించడానికి కట్టుబడి ఉండాలని సిపిఎం కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆరుట్ల రవీందర్ గాంధారి శ్రావణ చారి తాడూరి భరత్ కుమార్ పాకనాటి బాలు తాడూరి రాజు జాను అమ్మగారి బాల్ రెడ్డి తాడూరి సహదేవ్ తాడూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


**కొమురయ్య ఆశయాలకు కృషి చేయాలి**
**-పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు మల్లేశం**



జోగిపేట ఏప్రిల్ 3 (జనం సాక్షి)
దొడ్డి కొమురయ్య అని ఆయన ఆశయాలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జోగిపేట మున్సిపల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు గొర్లకాడి మల్లేశం అన్నారు. దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద కురుమ సంఘం సభ్యులు దొడ్డు కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూత్ ప్రధాన కార్యదర్శి కే. కృష్ణ, కురుమ సంఘం సభ్యులు ఆంజనేయులు, జోగినాథ్, నాగరాజు, సదాశివుడు, లక్ష్మణ్,శ్రీనివాస్ ,మల్లేశం, కే మల్లేశం, నాగేష్, వెంకటేశం, ఆనంద్ పాల్గొన్నారు.

**దొడ్డి కొమురయ్య స్ఫూర్తి చిరస్మరణీయం**
**– మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్**

సంగారెడ్డి, ఏప్రిల్ 03( జనం సాక్షి)
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తి చిరస్మరణీయమని మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైతాల మీనాక్షి సాయికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల దొడ్డి కొమరయ్య విగ్రహానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీనాక్షి మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగానికి దొడ్డి కొమరయ్య చేసిన సేవలు మరవలేనివని అన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.



# క్యాన్సర్ పట్ల అవగాహనే ప్రాణాలను రక్షించడంలో మొదటి అడుగు

## ముందస్తు గుర్తింపు, అత్యాధునిక చికిత్సలపై ప్రత్యేక దృష్టి




మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 03 (జనం సాక్షి) సమగ్ర క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన యశోద హాస్పిటల్స్ క్యాన్సరీ అనేది కేవలం ఒకే రకమైన వ్యాధి కాదు, ఇది 100 కంటే ఎక్కువ రకాల అసాధారణ కణాల అదుపులేని పెరుగుదల వల్ల కలిగి క్లిష్టమైన ఆరోగ్య సమస్యల సమూహం. 2025 ప్రపంచ అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి 20 మిలియన్లకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. వీటిలో రొమ్ము, ఊపిరితిత్తులు, కొలొరెక్టల్ (పెద్దప్రేగు), ప్లాస్టిట్, గర్భాశయ క్యాన్సర్లు అత్యంత సాధారణమైనవి. క్యాన్సర్ పట్ల అవగాహన పెంచడానికి మరియు ముందస్తు రోగ నిర్ధారణను ప్రోత్సహించడానికి, యశోద హాస్పిటల్స్ తమ 'డిస్కవర్ హెల్త్' సీరీస్లో భాగంగా ఒక సమగ్ర క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారం భించింది. క్యాన్సర్ గురించి ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ముందస్తు హెచ్చరిక సంకేతాలను గుర్తించడం, గుర్తించడం, రిష్క కారకాలను తగ్గించడం, ఆధునాతన చికిత్సల ప్రాముఖ్యతను వివరించడంపై ఈ ప్రోగ్రామ్ ప్రధానంగా దృష్టి పెడుతుంది. క్యాన్సర్ నివారణలో ముందస్తు గుర్తింపు, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం అత్యంత శక్తివంతమైన ఆయుధాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డయాగ్నోస్టిక్ ఇమేజింగ్, జెనటిక్ టెస్టింగ్, రోబోటిక్ సర్జరీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీలలో వచ్చిన విప్లవాత్మక మార్పుల వల్ల, ఒకప్పుడు దయం కలిగించే ఈ వ్యాధి ఇప్పుడు చికిత్స చేయదగినదిగా, నియంత్రించదగినదిగా మారింది.

ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ అంకాలజిస్ట్ ఒ రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మర్దా మాట్లాడుతూ. "క్యాన్సర్ అనేది ఇప్పుడు భయపడాల్సిన వ్యాధి కాదు. పెరుగుతున్న అవగాహని, క్రమబద్ధమైన స్క్రీనింగ్, సరైన సమయానికి వైద్యం అందడం వల్ల పేమీట్లు కోలుకునే రేటు గణనీయంగా పెరిగింది. నేడు అందుబాటులో ఉన్న రోబోటిక్ సర్జరీ, టార్గెటెడ్ థీ థెరపీ వంటి వంటి అత్యాధునిక సాంకేతికతలు, క్యాన్సరు ఖచ్చితత్వంతో చికిత్స చేయడమే కాకుండా రోగి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయి. యశోద హాస్పిటల్స్లో మా విధానం కేవలం చికిత్సకి పరిమితం కాదు. మానిసిక మద్దతు మరియు పేపేంట్లకు అవగాహనతో కూడిన సమగ్ర సంరక్షణపై మేము దృష్టి పడుతున్నాం. క్యాన్సర్లపై పోరాటంలో ముందస్తు గుర్తింపు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి మనకున్న బలమైన రక్షణ కవదాలు," అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పొగాకు వాడకం, అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం, పర్యావరణ కారకాలు, హెపటైటిస్ బి వంటి ఇన్ఫెక్షన్లు, వంశపారంపర్యంగా వచ్చే జన్యు మార్పుల వంటి సాదారణ రిస్క్ కారకాలను వివరించారు. ఆకస్మాత్తుగా బరువు తగ్గడం, తీవ్రమైన అలసట, అసాధారణ గడ్డలు. అసాధారణ రక్తస్రావం, మలమూత్ర విసర్జన అలవాట్లలో మార్పులు వంటి సంకేతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలను కోరాడు. యశోద హాస్పిటల్స్ సమగ్ర ఆంకాలజీ విభాగం స్క్రీనింగ్, అడ్వాన్స్ డయాగ్నోస్టిక్స్, మినిమల్లీ ఇన్వాసివ్, రోబోటిక్ సర్జర్లు, రేడియేషన్ థెరపీ, డిమోథెరపీ, పునరావాస సేవలను అందిస్తోంది. క్యాన్సర్ నుండి కోలుకున్న వారి కోసం దీర్ఘకాలిక పర్యవేక్షణ, మానసిక మద్దతు మరియు జీవనశైలి మార్పులపై కూడా యశోద హాస్పిటల్స్ ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది.

ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ నుండి కోలుకున్న వారి సంఖ్య పెరుగుతున్న తరుణంలో, క్యాన్సర్ అంటే 'భయం' అనే బావన నుండి 'అవగాహనం' కూడిన చర్య' మరియు 'ముందస్తు సంరక్షణ' అనే దిశగా ప్రజల ఆలోచనా విధానం మారాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పేదలకు ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి

జనం సాక్షి ఏప్రిల్ 3 నర్సాపూర్
పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆవుల రాజిరెడ్డి అన్నారు నర్సాపూర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుల రాజి రెడ్డి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలకు ఇల్లు అందించడం గొప్ప సంక్షేమ చర్య అని పేర్కొన్నారు. పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే





### గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజు

మెదక్, ఏప్రిల్ 3, (జనం సాక్షి): గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజు. ఏసుక్రీస్తు మన పాపాల కోసం సిలువపై త్యాగం చేసిన రోజుగా గుర్తించబడుతుందని మనకు ప్రేమ, క్షమ ,దయ, వినయం, సేవ, ఆశ, విశ్వాసం మార్గాన్ని చూపిస్తుందని నాగారం జీసస్ గాస్పల్ మినిస్ట్రీ పాస్టర్ సామెల్ అన్నారు.ఈ గుడ్ ఫ్రైడే మన జీవితాల్లో శాంతి ఆశ నింపాలని తెలిపారు.హవేలీ ఘనాపూర్ మండలంలోని ఫరీద్ పూర్ గ్రామంలో జీసస్ గాస్పల్ మినిస్ట్రీ చర్చిలో పాస్టర్ సామేల్ గుడ్ ఫ్రైడే సందేశం ఇచ్చారు. ఈ ఆరాధన లో పెద్ద ఎత్తున విశ్వాసులు హాజరైనారు.

### మెదక్ చర్చిలో భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 3 (జనం సాక్షి ): ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ కేథడ్రల్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.. ఉదయం తెల్లవారుజాము నుండి భక్తులు మెదక్ చర్చికి తరలి వచ్చి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. శిలువను ఊరేగింపుగా తీసుకొచ్చి యేసు క్రీస్తు చేసిన శిలువ త్యాగాన్ని స్మరించుకుంటూ భక్తులు ప్రార్ధనలు చేశారు.గుడ్ ఫ్రైడే సందర్భంగా భక్తులు ఉపవాసం, మౌనవ్రతం వంటి ఆచారాలను పాటిస్తూ యేసు త్యాగాన్ని స్మరించుకున్నారు. గుడ్ ఫ్రై డే సందర్భంగా ప్రెస్ బిటరి ఇన్చార్జి శాంతయ్య భక్తులకు దైవ సందేశాన్ని అందించారు. భక్తులు మెదక్ చర్చి కి భారీగా తరలిరావడం తో చర్చి కమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు... అనంతరం చర్చి ఆవరణలో ఉన్న శిలువ వద్ద క్యాండిల్స్ వెలిగించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

### మెదక్ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 03( జనం సాక్షి): మెదక్ పట్టణంలో సి ఎస్ ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రార్ధనలో కూర్చుని దైవ సేవకులు చెప్పిన వాక్యాన్ని ధ్యానించి భక్తి శ్రద్ధతో వాక్యాన్ని విన్నారు. సిలువపై పలికిన ఏసుక్రీస్తు ఏడు మాటలు దైవ సేవకులు వాక్యం ధాన్యాన్ని మెదక్ దైవ సేవకులు చేసిన వాక్యాన్ని భక్తులు భక్తి శద్ధతో విన్నారు.







## జాతీయ స్థాయిలో మెరిసిన పోలేపల్లి బిడ్డ

**- పోలీస్ డ్యూటీ మీట్‌లో కానిస్టేబుల్ రాజశేఖర్‌కు రజత పతకం**



జడ్చర్ల, ఏప్రిల్ 3 (జనంసాక్షి): జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ కటిక రాజశేఖర్ జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి తన గ్రామానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఇటీవల నిర్వహించిన 69వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆయన ఫోటోగ్రఫీ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకాన్ని సాధించారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కటిక రాజశేఖర్, నాగ్‌పూర్‌లో మార్చి 29న ప్రారంభమైన ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వేలాది మంది పోలీస్ సిబ్బందితో పోటీపడి, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ విభాగంలో తన సత్తా చాటారు. వ్యక్తిగత విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడంతో పాటు, ఫోటోగ్రఫీ టీం విభాగంలోనూ రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకోవడంలో రాజశేఖర్ కీలక పాత్ర పోషించారు. ఈ ప్రతిష్టాత్మక వేడుక ముగింపు సందర్భంగా కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చేతుల మీదుగా రాజశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రాజశేఖర్ సాధించిన విజయంపై పోలేపల్లి గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సహచర పోలీస్ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రమశిక్షణతో కూడిన వృత్తిలో ఉంటూనే కళాత్మక రంగంలో పతకం సాధించడం యువతకు ఆదర్శమని పలువురు అభినందనలు తెలియజేశారు.

# గాడి తప్పిన విద్యా వ్యవస్థ

నోటి మాట ద్వారా డిప్యూటేషన్ పై మండల వనరుల కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు ఆజమాయిషికి నియమించారు. దీంతో అతను 15 రోజులుగా పాఠశాలకు వెళ్లకుండా మండల వనరుల కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పర్యవేక్షిస్తున్నారు. మండల వనరుల కేంద్రంలోని సీఆర్పీలు ఇటుకలు మోయడం సిమెంటు కలపడం నీరు పట్టడం లాంటి పనులు చేస్తున్నారు. ఉద్యోగులను కూలీలుగా మార్చిన మండల కాంప్లెక్స్ లోని ఇతర ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**మరమ్మతులకు ఉపాధ్యాయుల నుంచి డబ్బులు వసూల్ :** మరమ్మతుల కోసం కోసం మండలంలోని వివిధ పాఠ శాలల ఉపాధ్యాయుల వద్ద నుండి సిమెంట్ బస్తాలు, కంకర, ఇసుక కోసం డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని ఒక సీనియర్ ప్రధానోపాధ్యాయునికి అతని పనితీరుపై షోకాజ్ నోటీసులు జారీ చేసి సిమెంటు బస్తాలు ఇచ్చేలా చూడడంతో పాటు రాంపూర్ కు చెందిన ఒక ఉపాధ్యాయుని ద్వారా కంకర, డస్ట్ తెప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో ఎవరైనా ఉపాధ్యాయులు ఉద్యోగులు అడ్డు చెపితే వారిని రకరకాలుగా ఒక అధికారి వేధిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.లి అనుమతులు తీసుకున్న ఇసుక మాయం : సాధారణంగా ప్రభుత్వ పరంగా జరిగే మరమత్తు పనుల కోసం ఇసుక కోసం సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు తాసిల్దార్ కు నివేదిక ఇస్తారు. వారి నివేదిక ఆధారంగా తహసిల్దార్ ఇసుక రవాణాకు అనుమతులు ఇస్తారు. కానీ ఇక్కడ నేరుగా మండల విద్యాధికారి ఇసుక రవాణా కోసం దరఖాస్తు చేశారు. అట్టి ఇసుక మండల వనరుల కేంద్రానికి రాకుండానే మాయమైనట్లు తెలిసింది.


కూలీ పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు:ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించాల్సిన ప్రధానోపాధ్యాయుడు మండల వనరుల కేంద్రంలో కూలి పనులు చేస్తుండడం గురువారం కొల్చారం మండల కేంద్రంలో చర్చనీయాంశమైంది. రంగంపేట ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెంకటేశం గత కొన్ని రోజులుగా మండల వనరుల కేంద్రంలో జరుగుతున్న సివిల్ పనుల్లో పాల్గొంటున్నట్లు తెలిసింది. కాలువలు తవ్వడం, సిమెంట్ కలపడం, పనులను పర్యవేక్షించడం వంటి పనులు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు బోధన చేయాల్సిన ఉపాధ్యాయుడు ఇలా కూలి పనుల్లో కనిపించడంతో ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చిన ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల విధులను పక్కనపెట్టి సివిల్ పనులు చేయిస్తున్న వారిపై, అలాగే సంబంధిత ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. పట్టుబడిన ఉపాధ్యాయులపై చర్యలేవి?.ఇటీవల పోతంశెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పరీక్ష రోజు వివిధ పాఠశాలలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు మాస్ కాపీయింగ్ కోసం సమాధానాలు రాస్తూ విలేకరులకు పట్టుబడినా ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**కౌడిపల్లి గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల తొలగింపు:**



సిబ్బందిని తనిఖీ చేసే వ్యవస్థ లేదు

జిల్లాలోని కౌడిపల్లి గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల పదో తరగతి విద్యా ర్థులు స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని పరీక్ష కేంద్రాల్లో వార్షిక పరీక్షలు రాస్తున్నారు. ఈ నెల 14వ తేదీన జరిగిన తెలుగు పరీక్షకు సంబంధించి గురు కుల పాఠశాల టీజీటీ సైన్స్ ఉపాధ్యాయుడు ఎస్. ఉపేందర్, తాత్కాలిక ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సీహెచ్. రమేశ్, ఆర్.రవి, ఫిజికల్ డైరెక్టర్ కె. రామకృష్ణలు రహ స్యంగా కొన్ని ప్రశ్నలను సెల్ఫోన్ల ద్వారా బయటకు తెప్పించారు. వాటికి సమాధానాలు రూపొందించి ఫోన్ల ద్వారా చేరవేశారు. దీనిపై అదే రోజు జిల్లా కేంద్రానికి ఫిర్యాదు వెళ్లడంతో విచారణ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి విజయ



PROCEEDINGS OF THE MANDAL PARISHAD DEVELOPMENT OFFICER
MPP KULCHARAM, DIST. MEDAK

Proc. No. A1/06/15th FFC/2021-22 Date: 30.01.2026.

Sub: MPP Kulcharam-Works-Administration Sanction of works under 15th Finance Commission Grants 2021-22- Orders Issued –Reg.

Ref: 1. Mandal Special Officer Approval dated. 30.01.2026.

ORDERS:

As per reference 1st cited above, the following works has been approved by Mandal Special Officer to taken up works under 15th Finance Commission 2021-22 grants.

Therefore, orders were issued for the following works has been taken up under 15th Finance Commission 2021-22 Grants of Mandal Praja Parishad Kulcharam.

| Sl. No | Name of the G.P | Name of the Work | Estt. Cost. In Lakhs | Type of Grants | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | Kulcharam | Special Repairs to Mandal Resource Building at Kulcharam mandal | 2.00 | FFC (IFMIS) | |
| | | TOTAL | 2.00 | | |

Accordingly, Sanction is here by accorded under 15th Finance Commission Grants 2021-22 and Changes can be made as per the guidelines of 15th Finance Commission Grants in due course of action.

The Assistant Executive Engineer (PR) Mandal Praja Parishad Kulcharam is directed to prepare the estimates for technical sanction and Agreement to ground and complete the above works duly observing the departmental norms.

The Payment will be made as per the availability of funds under 15th Finance Commission Grants 2021-22 for the works are sanctioned.

MPP KULCHARAM DIST MEDAK

1. Copy to the Assistant Executive Engineer (P R), MPP Kulcharam for approval of technical sanction and information.
2. Copy to the Dy. Executive Engineer (P R), Sub Division, Kowdipally for approval of technical sanction and information.
3. Copy to the Chief Executive Officer, Zilla Praja Parishad Medak for favour of information.
4. Copy to the State Audit & District Audit Officer, Medak Dist. For favour of information.
5. Copy to the Office Stock File.

గురుకుల పాఠశాలను సందర్శించి సీసీ ఫుటేజీని పరిశీలించారు. తాత్కాలిక టీచర్లు రమేశ్, రామకృష్ణల ఫోన్ల నుంచి ఆ సమాధానాలు వెళ్లి నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 22న గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్త (ఆర్సీవో) గంగా రామ్ నాయక్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఉపేంద రాన్ను హైదరాబాద్కు సరెండర్ చేయగా.. రమేశ్, రవి, రామకృష్ణలను విధుల నుంచి తొలగించారు.

పోతంశెట్టిపల్లి పాఠశాలలో మాస్ కాపీయింగ్ ను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలను... కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన ఉపాధ్యాయుని పై చర్యల గురించి జిల్లా విద్యాధికారి విజయను వివరణ కోరగా, పూర్తి వివరాలు తెలుసుకుని సంబందీకులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## వైభవంగా వెంకటేశ్వర జాతర బ్రహ్మోత్సవాలు

**- తరలి వచ్చిన భక్తులు**

ప్రత్యేక పూజలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

కృష్ణ, ఏప్రిల్ 3 (జనం సాక్షి): మండలం గుడేబల్లూర్ గ్రామంలో శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం శుక్రవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి ఈ ఉత్సవాల్లో భక్తులు భక్తి పార వశ్యంతో పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో సాయంత్రం పాల ఉట్ల ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించారు. చుట్టు పక్కన వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర జాతర సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమ ప్రకాష్, జాతరకి వచ్చిన భక్తులకు ప్రతి ఏటా లాగే ఈ సంవత్సరం కూడా దాదాపు దాహార్తి తీర్చడానికి రెండు వందల నీళ్ల క్యాన్ లతో , సోమ సంతోష్ పాల్గొని, పంపిణీ చేశారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**– అల్లాపూర్ సర్పంచ్ అంకెనపల్లి నారాయణ యాదవ్**



మునిపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి) గ్రామంలో దోమల నివారణ లక్ష్యంగా స్థానిక సర్పంచ్ అంకెనపల్లి నారాయణ యాదవ్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ప్రజలు డెంగు, మలేరియా , వ్యాధులకు గురికాకుండా గ్రామానికి ప్రత్యేకంగా దోమల మిషన్ తెప్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నారాయణ యాదవ్ మాట్లాడుతూ.. ఎండాకాలంలో గ్రామంలో దోమల బెడద తీవ్రంగా ఉంటుందని గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని దోమల నివారణ కోసం మిషన్ తెప్పించి గ్రామంలోని అన్ని వార్డులలో మిషన్ తో దోమల మందు పిచికారి చేయించారు.

## శివరాజుని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 3 జనంసాక్షి

వనపర్తి పట్టణం 28వ వార్డులో ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న శివరాజు ని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి ఆరా తీసి పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వెంట జోహెబ్ హుస్సేన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# చేర్యాల పెద్ద చెరువు కట్ట సుందరీకరణ

**పనులను పరిశీలించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు**





చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 03 : చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట సుందరీకరణ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా మూడు కోట్ల పదిహేను లక్షల రూపాయలు మంజూరైనా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్య ఫలితంగా ఆగిపోయిన నిధులను భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో నిధులను పునరుద్ధరించి గత కొద్ది నెలల క్రితం సుందరీకరణ పనులు ప్రారంభించిన అనంతరం పనులను అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ తో 5వ వార్డు కౌన్సిలర్ వెలగల దుర్గయ్య ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సంబంధిత కాంట్రాక్టర్ తో జరుగుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పర్యవేక్షణ లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చేసినట్టు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమృత్ పథకం ద్వారా చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తాగునీటి వసతికి పట్టణంలో మూడు వాటర్ ట్యాంకులు నిర్మించడం జరుగుతుంది, ఈ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మందకోడిగా సాగుతున్నాయి. ఒక్క అంబేద్కర్ కాలనీ వాటర్ ట్యాంక్ పనులు మాత్రమే జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు చేర్యాల మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము నర్సింగ రావు, కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్,చేర్యాల మండలం మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పవనసూత భజన మండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**- భజన మండలి సభ్యులను అభినందించిన చేర్యాల సీఐ**

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 03: చేర్యాల పట్టణ కేంద్రంలో పవనసుత భజన మండలి ఆధ్వర్యంలో చేర్యాల సిఐ బానోతు రమేష్ నాయక్ శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా విజయవంతంగా చలివేంద్రం నిర్వహిస్తూ ప్రజల దాహార్తి తీరుస్తూ ప్రజలకు సేవ చేయడం అభినందనీయం అని, వేసవి ఎండలకు తీవ్రంగా అలసిపోతున్న ప్రజలు, ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులకు చల్లని నీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రం ఏర్పాటు చేసిన పవనసుత భజన మండలి సభ్యులను అభినందిస్తూ ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి ప్రభావం చూపుతాయి అని అన్నారు.

ఈ సందర్భంగా పవన సుత భజన మండలి అధ్యక్షులు, సభ్యులు ఈ అవకాశం కల్పించినందుకు సిఐ కి కృతజ్ఞతలు తెలుపుతూ భజన మండలి ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సమాజ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని, ఈ చలివేంద్రం ద్వారా పట్టణంలోని వేలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని, చలివేంద్రంలో శుద్ధమైన చల్లని నీరుతోపాటు కొన్ని ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వేసవి కాలం మొత్తం ఈ చలివేంద్రం 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. సమాజ సేవా భావనను మరింత బలోపేతం చేస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. పవనసుత భజన మండలి సభ్యులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే దాడి వార్డు మెంబర్ భర్తపై బాధితుడి ఫిర్యాదు




గట్టు, ఏప్రిల్ 3 (జనం సాక్షి)

గట్టు మండల కేంద్రంలోని 7వ వార్డులో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్నికల సమయంలో సిసి రోడ్డు, పైప్‌లైన్ వేయిస్తానని హామీ ఇచ్చి గెలిచిన వార్డు మెంబర్ రోళ్ల రేణమ్మ భర్త రోళ్ల కృష్ణ, ఇప్పుడు ఆ వాగ్దానాల గురించి ప్రశ్నించినందుకు తనపై దాడి చేశాడని బాధితుడు బండమీద తిమ్మప్ప ఆవేదన వ్యక్తం చేశారు. పైప్‌లైన్ పనుల పేరుతో ఒక్కొక్కరి నుండి రూ. 2000 వసూలు చేసి ఎటువంటి పనులు చేయడం లేదని ఆయన ఆరోపించారు. గతంలోనే తనపై కుట్ర పన్నారని, ఇప్పుడు భౌతిక దాడికి పాల్పడ్డారని తిమ్మప్ప పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేయాలని కోరారు. స్థానిక పోలీసులు పట్టించుకోకపోతే న్యాయం కోసం జిల్లా ఎస్పీని ఆశ్రయిస్తానని ఆయన హెచ్చరించారు.ఇరు వర్గాల మీద కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు.



## అమరచింత నియోజకవర్గాన్ని మళ్లీ సాధించుకుందాం

అమరచింత జనం సాక్షి అమర్ చింత నియోజకవర్గం డి.ఎం.ఆర్.ఎం.ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గంలో విభజనలో అమరచింత నియోజకవర్గం పార్టీలకు అతీతంగా కలిసి కట్టుగా రావాలని శుక్రవారం అమరచింత ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ అఖిలపక్ష సమావేశానికి హాజరై మాట్లాడారు. నియోజకవర్గం సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గ సాధన మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి నా వంతు సహకారం అందిస్తాను. అదేవిధంగా 10% నా వంతు అయితే ప్రకాష్ రెడ్డి సార్ వెయ్యి శాతం ఉంటుందని. ఆయన అన్నారు. ప్రాంత ప్రజలు ఆకాంక్ష మేరకు నియోజకవర్గం లక్ష్యంగా ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరు మేధావులు రైతులు విద్యావంతులు ఉద్యోగాలు యువకులు ముందుకు వచ్చి మనమందరం కలిసికట్టుగా ఐక్యంగా ముందుకు సాగే విధంగా నియోజకవర్గ సాధించేవరకు కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టే బోయ నియోజకవర్గాల పునర్విభజనలో అమరచింతకు స్థానం దక్కేలా ప్రయత్నం చేద్దాం. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకుల అబ్రహం పాము రెడ్డి పల్లి వెంకటయ్య సిపిఎం అజయ్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్ మహంకాళి శ్రీనివాసులు చైర్మన్ జింక సువర్ణ వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ మార్కెట్ కమిటీ మెంబర్ కమలాకర్ గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షులు మంగ లావణ్య ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

**వెల్దండ ఏప్రిల్ 3 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సర్పంచులకు మరియు ఉపసర్పంచులకు నిర్వహించిన నిర్వహించిన సీసీ కెమెరాలు అవగాహన సదస్సులో ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ.. నేరాల నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి ముఖ్య కూడళ్లను సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు జరిగే అవకాశం తగ్గుతుందన్నారు. అదేవిధంగా డ్రగ్స్ ,గంజాయి వంటి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్ గౌడ్, తగుల కొండల్ యాదవ్, జక్కుల శిరీష, సామ వెంకటయ్య, బచ్చాలకూర శ్రీనివాసులు, మౌనిక లచ్చిరాం నాయక్, గన్యా నాయక్, రమేష్ గౌడ్, గున్నేళ్ళ శ్రీనివాసులు శ్రీను నాయక్, రోజా అరుణ్ నాయక్, భాగ్యమ్మ పూల్ సింగ్ నాయక్, రమేష్ నాయక్, ఉపసర్పంచ్ అల్వాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బారాస మండల పార్టీ అధ్యక్షుడికి ఘన సన్మానం



**వెల్దండ ఏప్రిల్ 3 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన రాంరెడ్డిని పార్టీ కార్యాలయంలో శుక్రవారం బైరాపూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామ్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అనుభవించి, మండలంలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైరాపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ నాయకులు గోరటి వెంకటేష్, సత్యనారి, కొండల్, వెంకటయ్య, మాజీ సర్పంచ్ సాజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దల మధ్య ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**వెల్దండ ఏప్రిల్ 3 ( జనంసాక్షి ) :** మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని గుండాల గ్రామంలో గల ఎంబి బెత్లహం చర్చిలో పాస్టర్ జోసఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. భక్తులు ప్రార్థన చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పారు. పాస్టర్ జోసెఫ్ ప్రసంగిస్తూ.. ఏసుప్రభువు జీవితం మానవాళికి మార్గదర్శకమైన పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సహనం త్యాగం వంటి మహత్తర విలువలను తన జీవితం ద్వారా ప్రపంచానికి అని తెలిపారు. కూడా ప్రేమించాలి కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలి ప్రతి ఒక్కరు ఆచరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగస్తులు దా వీదు, మున్న, లాభాను, పీటర్, లక్ష్మణ్, సంతోష్, రవి కుమార్, ప్రసాద్, యాదగిరి, శ్రీనివాసులు, వెంకటమ్మ, బాలకృష్ణమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి ముసుగులో ఇసుక దందా

### అధికారుల పేర్లతో అక్రమ దందాలు

- డబ్బులు ఇవ్వాలి లేదా పేపర్‌లో రాస్తా..
- రెండు ట్రాక్టర్లు లీజుకు తీసుకుని ఇసుక దందా

**రాజోలి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** అడ్డదారుల్లో డబ్బు సంపాదించాలనే ఆలోచనతో మాన్‌దొడ్డి గ్రామానికి చెందిన రవి అనే యువకుడు నకిలీ విలేకరి అవతారమెత్తి ఇసుక దందాలో అందినకాడికి దండుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆ యువకుడు రెండు ట్రాక్టర్లు లీజుకు తీసుకుని యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నాడు. దీంతో అధికారుల నుండి రహస్య బంధం ఏర్పడి దోస్తీ కారణంగానే అక్రమ రవాణా సాగుతోందని తనే స్వయంగా ట్రాక్టర్ డ్రైవర్లు, కూలీలతో చర్చిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలోని వివిధ సమస్యలతో ఉన్న అమాయక ప్రజలను గుర్తించి తాను విలేకరినని అధికారులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి బాధితుల వద్ద డబ్బులు వసూలు చేస్తాడు. గతంలో ఇలా రెండు మూడుసార్లు రాజోలి ఎస్ఐ వద్దకు, ఎంపీడీఓ వద్దకు కొందరిని తీసుకెళ్లి పైరవీ చేసి డబ్బులు సంపాదించాలని ప్రయత్నించాడని అన్నారు. కానీ, వారు పైరవీలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించేవారని గ్రామస్తులు తెలిపారు. ప్రముఖ దినపత్రికలో, ఎలక్ట్రానిక్ మీడియాలో విలేకరిగా పని చేస్తున్నానంటూ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఒక ఆర్ఎంపీ వైద్యుడిని బెదిరించి వసూలు చేశాడన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి నకిలీ విలేకరిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు



ఇసుకను తరలించేందుకు కూలీలతో వెళ్తున్న నకిలీ విలేకరి రవి

### కఠిన చర్యలు తీసుకుంటాం



నకిలీ విలేకరిగా చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. సామాన్య ప్రజలను డబ్బుల కోసం వేధిస్తున్నారని వసూలు చేయడం నేరం. ఇలాంటి మోసాలకు పాల్పడే ఎవరినైనా ఉపేక్షించబోం. దీనివలన నిజాయితీగా పనిచేసే వారికి చెడ్డపేరు వస్తుంది. ఎవరైనా నకిలీ విలేకరులు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చీటింగ్ కేసులు నమోదు చేస్తాం.

**టాటాబాబు, శాంతినగర్ సీఐ**

## ఎస్సై, సీఐలను సన్మానించిన సర్పంచులు

**వెల్దండ ఏప్రిల్ 3 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై కురుమూర్తిలను బారాసా మద్దతుతో గెలిచిన సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్, సామ వెంకటయ్య, ధన్సింగ్ నాయక్, బచ్చలకూర శ్రీనివాసులు, మణిపాల్ నాయక్, రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ల సంఘం మండల ఉపాధ్యక్షుడు వావిళ్ళ అల్వాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పథకంలో నడిపేందుకు మెదక్ మున్సిపాలిటీ పాలకవర్గం

**మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 03( జనం సాక్షి):** మెదక్ మున్సిపాలిటీ అన్ని వార్డులలో అభివృద్ధి పథంలో నడిపేందుకు మెదక్ మున్సిపాలిటీ పాలకవర్గం స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో అభివృద్ధి పథకంలో నడిపేందుకు పాలకవర్గం కట్టుకుంది. ఏది ఏమైనప్పటికీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తామని మున్సిపాలిటీ పాలకవర్గం ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకున్నట్టు స్థానిక సమాచారం. అన్ని వార్డు మున్సిపాలిటీలో ముఖ్యంగా, నీటి సమస్య, మోరీల ద్వారా దుర్వాసన రాకుండా ప్రత్యేక చొరవ చూపుతున్నారు. మున్సిపాలిటీ ఎలక్షన్లో ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకొని మెదక్ మున్సిపాలిటీ వార్డు సమస్యల కోసం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు తీరుస్తామని మున్సిపల్ చైర్మన్ రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు మెదక్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నారు.

## పేదలకు ఇండ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

### నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్ (జనంసాక్షి) :** పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్షమని ఆవుల రాజిరెడ్డి అన్నారు నర్సాపూర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుల రాజి రెడ్డి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలకు ఇల్లు అందించడం గొప్ప సంక్షేమ చర్య అని పేర్కొన్నారు పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు